ఘనంగా లూసి బ్రెయిలీ జయంతి

కేక్ కట్ చేస్తున్న అంధ విద్యార్థులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని పులి మేరులో ఉన్న శాంతి వర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో గురు వారం లూసీ బ్రెయిలీ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూసీ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.సత్య అధ్యక్షతన జరిగిన జయంతి సభలో పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు మాట్లాడుతూ లూసీ బ్రెయిలీ అంధులకు ఆశాదీపం అన్నారు. ఈ సభా కార్యక్రమానికి ముందు అంద విద్యార్థులు కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎఒ వేణు, బాబి, శివ, అప్పలరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సర్దుబాటు జరిగేనా..?

- గోదావరి జిల్లాలపై జనసేన గురి
- ఐదేళ్ళుగా శ్రమిస్తున్న టిడిపి ఇన్‌ఛార్జులు
- సీట్ల పంపకమే అసలు చిక్కు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎన్నికల ఏడాదిలోకి ప్రవేశించడంతో అని పార్టీలు అభ్యర్థులు ఎంపికపై దృష్టి పెట్టాయి. ఇప్పటికే ఇన్‌ఛార్జులను మార్చే పనిలో అధికార పార్టీ వేగం పెంచింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో ఏడుగురు ఇన్‌ఛార్జులను మారుస్తూ వైసిపి అధిష్టానం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అదే సమయంలో జనసేనని కూడా జిల్లాపై కేంద్రీకరించారు. గోదావరి జిల్లాల్లో ఎక్కువ సీట్లు ఆశిస్తున్నట్టు ఇప్పటికే ఆయన ప్రకటించారు. దానికి తగ్గట్టుగా మూడు రోజులపాటు జిల్లాలో మకాం వేసి నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేశారు. మళ్లీ రెండో దఫా శుక్రవారం కూడా రానున్నారు. మరో మూడు రోజుల పాటు కాకినాడలో మకాం వేసి సమీక్షలు చేయనున్నారు. దీంతో అతి త్వరలోనే పోటీ చేయబోయే స్థానాలు, ఆయా నియోజకవర్గాల నాయకుల ఎంపికకు సంబంధించి స్పష్టతనిచ్చే అవకాశం కన్పిస్తోంది. అటు టిడిపి కూడా జిల్లా మీద గట్టి అంచనాలతో ఉంది. రాష్ట్రంలోనే అత్యధిక అసెంబ్లీ స్థానాలు ఉన్న ఉమ్మడి జిల్లాగా తూర్పుగోదావరి ఓటర్లు తమను ఆశీర్వదిస్తారని భావిస్తోంది. దానికి తగ్గట్టుగా మెజార్టీ స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రణాళికలు రచిస్తుంది. ప్రధాన ప్రతిపక్షం టిడిపి దాదాపుగా అన్ని అసెంబ్లీ స్థానాల్లోనూ ఇన్‌ఛార్జులను నియమించింది. ఆయా ఇన్‌ఛార్జులు గడిచిన నాలుగున్నర ఏళ్లుగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్తున్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. విపక్షంలో ఉండగా తాము చేసిన కార్యక్రమాలు అధికార పక్షం మీద ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత కలిసి తమను గట్టి ఎక్కిస్తాయనే భావనలో వారు ఉన్నారు. అందుకు తగ్గట్టుగా జిల్లాలోని 19 అసెంబ్లీ స్థానాల్లోనూ టిడిపి నేతలు తామే అభ్యర్థులుగా ఉంటామంటూ ధీమాగా ఉన్నారు.

అత్యధిక స్థానాలపై జనసేన గురి

2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని అత్యధిక ఓట్లు గెలిచిన ఏకైక సీటు ఉమ్మడి తూర్పుగోదావరిలోనే కావడంతో ఈసారి ఇక్కడ ఎక్కువ స్థానాల మీద గురి పెట్టాలని జనసేన లెక్కలేస్తుంది. ఇది ఎవరెవరికి ఎసరు పెడుతుందోనని టిడిపి నేతల్లో కలవరం కనిపిస్తుంది. ముఖ్యంగా జనసేన దాదాపుగా 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశం ఉంటుందని ప్రచారం జరుగుతుంది. వాటిలో కాకినాడ రూరల్, పిఠాపురం, ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు, రాజమండ్రి రూరల్, రాజానగరం, కొత్తపేట వంటి అసెంబ్లీ స్థానాల పేర్లు వినిపిస్తున్నాయి. కాగా ఈ స్థానాల్లో టిడిపి ఇన్‌ఛార్జుల పరిస్థితి ఏమటన్నదే నేడు ప్రశ్నార్థకంగా మారింది. పవన్ కళ్యాణ్ కాకినాడ కేంద్రంగా గత నెల చివరిలో నిర్వహించిన మూడు రోజుల సమీక్ష కార్యక్రమాల్లో జిల్లాలోని ఎక్కువ సీట్లు గెలుపొందే దిశలో ప్రణాళిక వేసినట్టుగా చెబుతున్నారు. దాంతో జనసేన ఆశలు పెరుగుతున్నాయి. జనసేన బలానికి తోడు టిడిపి కూడా కలిసి వస్తే ఈసారి ఎక్కువ సీట్లు తమ పార్టీ ఖాతాలో వేసుకోవచ్చని ఆ పార్టీ అంచనా వేస్తోంది.దానికి తగ్గట్టుగా అభ్యర్థులు కూడా సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇది తెలుగుదేశం నేతలకు ఇబ్బంది కరంగా మారింది.

సవాల్‌గా మారనున్న సీట్ల సర్దుబాటు

ఇన్నేళ్లుగా తాము కష్టపడుతుంటే చివరిలో తమ సీటు జనసేనకు కేటాయిస్తే తమ పరిస్థితి ఏమిటన్నది టిడిపి నేతలు ఆలోచనలో పడుతున్నారు. జిల్లావ్యాప్తంగా సీట్ల సర్దుబాటు అంశం అతిపెద్ద సవాల్‌గా మారబోతోంది. టిడిపి, జనసేన కూటమికి ఇదే కీలకమైన అవరోధంగా మారుతుందా అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. ఎవరిని కాదంటే ఏమవుతుందోనని ఆందోళన ఇరు పార్టీల్లోనూ వ్యక్తమవుతుంది. రెబల్స్ బెడద తప్పదా అన్న ప్రశ్నలు కూడా పలుచోట్ల చర్చకు ఆస్కారం ఇస్తున్నాయి. ఉదాహరణకు పిఠాపురంలో టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎంఎల్‌ఎ వర్మ సీటు తనకు ఇచ్చినా, ఇవ్వకపోయినా కచ్చితంగా పోటీ చేస్తానంటూ కేడర్‌కు తేల్చి చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితులను ఇరు పార్టీల నేతలూ ఎలా అధిగమించబోతున్నారన్న దాన్ని బట్టి జిల్లాలో రాజకీయ పరిణామాలు మారే అవకాశం ఉంది. ఆశావాహులకు ఇరు పార్టీల్లోనూ సర్ది చెప్పడం ఆయా స్థానాల్లో సమన్వయం చేయడం అత్యంత ప్రధానమైన వ్యవహారంగా మారనుంది. జిల్లా రాజకీయ పరిణామాల్లో రెబల్స్ బెడద ఎదురవకుండా ఏ విధంగా సమన్వయం చేసుకోవాలన్నదే ఇప్పుడు టిడిపి, జనసేన నేతలను వేధిస్తున్న అంశం. మరొకవైపు బిజెపి కూడా ఈ కూటమిలో చేరుతుందన్న అంచనాల నేపథ్యంలో ఆ పార్టీ కూడా జిల్లాలో ఒకటి రెండు సీట్లు కేటాయించాల్సిన అవసరం ఉంటుంది. గతంలో 1999, 2004, 2014 ఎన్నికల్లో బిజెపి, టిడిపి కూటమిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సీట్లు కేటాయించిన చరిత్ర ఉంది. ఈసారి కూడా పాత కూటమి తెరమీదకి వస్తే ఒకటి లేదా రెండు అసెంబ్లీ స్థానాలను బిజెపి కోరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇటు జనసేనకి అటు బిజెపికి సీట్లు కేటాయించాల్సిన స్థితిలో టిడిపి ఇన్‌ఛార్జుల భవితవ్యం ఏవిధంగా ఉంటుందనేది నేడు చర్చానీయాంశంగా మారింది.

పలువురిని పరామర్శించిన నెహ్రూ

బాధితులను పరామర్శిస్తున్న జ్యోతుల నెహ్రూ

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని వేలంక గ్రామంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పర్యటించి పలువురి కుటుంబాలను పరామర్శించారు. గ్రామానికి చెందిన గండే కాసులు భార్య ఇటివలే మృతి చెందారు అలాగే గండే గోవిందరాజులు, తంగెళ్ల నారాయణ ఇటీవల కాలంలో మృతి చెందారు. చిల్లంగి గ్రామానికి టిడిపి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు శరకణం సూర్య కుమారి అత్తయ్య ఇటీవల మరణించారనే సమాచారాన్ని తెలుసుకున్న ఆయన ఆయా కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ పర్యటనలో మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, జగ్గంపేట నియోజకవర్గం టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు జంపన సీతారామచంద్ర వర్మ, తూము కుమార్, కుర్ల చినబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశి, కాళ్ళ వెంకటేష్, వేలంక, చిల్లంగి గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగుల ముట్టడి ఉద్రిక్తం

- నిర్దిష్టమైన ఉత్తర్వులు వచ్చే వరకూ సమ్మె
- ఆర్‌డిఒ కార్యాలయం ముట్టడిలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగేశ్వరరావు స్పష్టం

ఎస్ఎస్ఎ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆర్‌డిఒ కార్యాలయ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 16వ రోజుకు చేరింది. వివిధ రూపాల్లో ఉద్యమిస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ఎపి సమగ్రశిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయాన్ని ఎస్ఎస్ఎ ఉద్యోగులు ముట్టడించారు. కార్యాలయ ప్రధాన ద్వారం నుంచి ఉద్యోగులు ఎవ్వరినీ వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని ఉద్యోగుల విధులకు ఆటంకం కల్పించవద్దని ఎస్ఎస్ఎ ఉద్యోగులతో వాగ్వాదానికి దిగారు. దీంతో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి జోక్యం చేసుకుని రాజ్యాంగం ప్రకారం పోలీసులు విధులను నిర్వర్తించాలని, నిరసన తెలియచేసే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుంచు కోవాలని కోరారు. న్యాయమైన కోర్కెల సాధన కోసం గత 16 రోజులుగా రోడ్లపై పోరాడుతున్న ఉద్యోగులను భయపట్టేలా పోలీసులు వ్యవహరించడం సరికాదన్నారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ఎపి సమగ్రశిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి గౌరవ అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. చట్టబద్ధంగా నెల రోజులకు ముందే ప్రభు త్వానికి, సమగ్రశిక్ష అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చి సమ్మె చేస్తున్నామని, నెల రోజుల సమయంలో రాష్ట్ర అధి కారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతోనే రాష్ట్ర వ్యాప్తంగా సమగ్రశిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, పార్ట్ టైం తదితర 9 రకాల విభాగాలకు చెందిన 25వేల మంది ఉద్యో గులు సమ్మె చేస్తున్నారని అన్నారు. సమ్మెలోకి దిగిన తరువాతే బకాయి పెట్టిన 3 నెలల జీతంలో రెండు నెలల జీతాలను విడుదల చేసిందని అన్నారు. ప్రధానంగా ఉద్యోగులందరికీ హెచ్‌ఆర్ పాలసీ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం, మినిమం టైమ్ స్కేల్, ఇతర డిమాండ్లపై నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎస్‌పిడి, కెజిబివి సెక్రటరీ మధుసూదన్ అప్రజా స్వామికంగా వ్యవహరిస్తూ, రాజ్యాంగ ఉల్లంఘనకు, కోర్టు ధిక్కారానికి పాల్పడుతున్నారని విమర్శించారు. నంద్యాలలో డిఇఒ, ఎంఇఒలు జనవరి మూడో తేదీన సావిత్రిబాయి పూలే 193వ జయంతి అన్నా ఇంగిత జ్ఞానం లేకుండా కెజిబివి ప్రిన్సిపల్స్‌ను, టీచర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ నోటికొచ్చినట్లు మాట్లాడడాన్ని రాష్ట్ర జెఎసి తీవ్రంగా ఖండి స్తుందన్నారు. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర పథకాలైన ఉపాధిహామీ, వెలుగు, మెప్మా డిపార్ట్‌మెంట్లలో హెచ్‌ఆర్ పాలసీ అమలు జరుగుతుందని, అదే కేంద్ర పథకమైన సమగ్రశిక్షా పథకంలో పనిచేసే ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయకుండా రాష్ట్ర అధికారులు అడ్డుపడుతున్నారని విమర్శించారు. మనం దరి ఐక్యతతోనే డిమాండ్లు సాధించుకోగలమని ఉద్యోగులకు సూచించారు. పార్వతీపురం, కాకినాడ జిల్లాల్లో చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న ఉద్యోగులను తొలగిస్తామని నోటీసులు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. ఈ తాటాకు చప్పుళ్లను ఉద్యోగులు పట్టించుకోవాల్సిన అవసరంలేదని తెలిపారు. ప్రభుత్వానికి తొత్తులుగా ఉండే వ్యక్తులు చేసే ప్రచారం పట్టించుకోవద్దని, పోరాటాన్ని కొనసాగించమని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన చర్చల సారాంశాన్ని ఉద్యోగులకు వివరించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యా లయంలో ఎఒకి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జెఎసి జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు ఎం.చంటిబాబు, సత్యనాగమణి, జెఎసి జిల్లా ఉపాధ్య క్షులు ఎంవి.సాయికిరణ్, ఎ.లోవరాజు, పివివి. మహాలక్ష్మి, ఎం.రాధాకృష్ణ, సహాయ కార్యదర్శులు కె.చంద్రశేఖర్, జి. నారాయణ, ఎంబి.సాల్మన్, జిల్లా కోశాధికారి పి.రాజు, కె.శ్రీనివాస్, ఎం.గంగాధర్ నాయకత్వం వహించారు.

సమీక్ష చేస్తున్న ఎన్నికల అధికారి

సమస్యాత్మక బూత్‌లపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

నియోజకవర్గంలోని సమస్యాత్మక బూత్‌లపై దృష్టి పెట్టాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె.సూర్య నారాయణరెడ్డి ఆదేశించారు. నియోజక వర్గంలోని 4 మండలాలకు చెందిన తహశీల్దార్లు, ఎస్ఐలు, సెక్షన్ ఆఫీసర్లతో గురు వారం ఎన్నికలు నిర్వహణపై మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్య క్రమం నిర్వహించారు. సెక్షన్ అధి కారులు చేయవలసిన విధులపై వివరిం చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ నియోజకవర్గంలోని 248 పోలింగ్ స్టేషన్లలో 10 నుంచి 15 బూత్‌లను ఒక రూట్‌గా విభజించడం జరిగిందన్నారు. ఆ రూట్‌లలో నియమించిన సెక్షన్ అధికారు లలో సివిల్ నుంచి ఒకరు, పోలీసు నుంచి ఒకరు ఉంటారన్నారు. నియోజకవర్గంలోని ఆయా బూత్‌లో ఉన్న సౌకర్యాలు, అవస రాలపై సెక్షన్ అధిరులు ప్రత్యేక పరిశీలన చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు తీసు కోవడం జరిగిందన్నారు. మద్యం, డబ్బులు పంచిన కేసులు ఏమైనా ఉంటే వాటిపైనా దృష్టి పెడతామని అన్నారు.

24 గంటల దీక్షకు సన్నద్ధం కావాలి

కాకినాడలో అంగన్‌వాడీ నిరసన శిబిరం వద్ద మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి - యంత్రాంగం

తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలుచేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. జిల్లాలో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక రిలే నిరహారదీక్షలు గురువారానికి 24వ రోజుకు చేరుకున్నాయి. సమ్మెను మరింతగా ఉధృతం చేసే లక్ష్యంతో రాష్ట్ర నాయకత్వం శనివారం నుంచి 24 గంటల నిరహారదీక్షలకు పిలుపునిచ్చింది. దీనిలోభాగంగా గురువారం జరిగిన దీక్షల్లో సిపిఎం, సిఐటియు, అంగన్‌వాడీల వర్కర్స్ యూనియన్ నాయకత్వం పాల్గొని 24 గంటల దీక్షలకు అంగన్‌వాడీలను సన్నద్ధం చేశారు. **కాకినాడ** అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక ధర్నా చౌక్ వద్ద అంగన్‌వాడీల నిరసన శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దిగి రావడం లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి బుధవారం కాకినాడ వచ్చి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి అటు నుంచి అటే వెళ్ళిపోయారు తప్ప అంగన్‌వాడీలు, సర్వ శిక్ష ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు సమస్యలపై ఏమాత్రం స్పందించలేదన్నారు. ఆయా కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడగటానికి ఏ ముఖం పెట్టుకుని వస్తారో చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.రమణమ్మ, రమ, జ్యోతి, నీరజ, విజయ, వీర వేణి, చామంతి, మున్ని, సరోజ తదితరులు నాయకత్వం వహించారు. **తాళ్లరేవు** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న అంగన్‌వాడీల నిరసన శిబిరాన్ని సిపిఎం జిల్లా నాయకులు కెఎస్.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. గత 24 రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో అంగన్‌వాడీలు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. అందుకే రాష్ట్ర నాయకత్వం శనివారం నుంచి 24 గంటల నిరవధిక రిలే దీక్షలకు పిలుపునిచ్చిందని, అందుకు అందుకు అంగన్‌వాడీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు దుప్పి అదృష్టదీపుడు, తణుకు రాజు, నేరేడుమిల్లి త్రిమూర్తులు అంగన్‌వాడీల ఉద్యమానికి మద్దతు తెలిపారు. **కిర్లంపూడి** స్థానికంగా అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక నిరసన దీక్షా శిబిరాన్ని యుటిఎఫ్ నాయకురాలు రిటైర్డ్ హెచ్‌ఎం ఎస్.మేరీ మార్గనేట్ సందర్శించి మద్దతు తెలిపారు తక్షణమే అంగన్‌వాడీల న్యాయబద్ధమైన డిమాండ్స్‌ను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల యూనియన్ మండల అధ్యక్షురాలు రత్నం, కె.అచ్యుతాంబ, ఎలిజిబిత్ రాణి, పి.సావిత్రి, షేక్ పరివిన్, జి.రత్నం, పి.మంగాయమ్మ, పి.ప్రభావతి, హసీనా బేగం పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక మున్సిపల్ సెంటర్‌లో జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె శిబిరంలో నిరవధిక రిలే నిరహారదీక్షలు కొనసాగాయి. ప్రభుత్వం తక్షణమే స్పందిచి తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డాడీ బేబీ, టి.నాగమణి, అమల, ఎస్తేరు రాణి, వరలక్ష్మి, స్నేహలత, మంగ, దుర్గాభవాని, వెంకటలక్ష్మి, ఫాతిమా, తులసి, సావిత్రి, టిఎల్. పద్మావతి, సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్, సిరపరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** జగ్గంపేటలో అంగన్‌వాడీలు రిలే నిరహారదీక్షలను కొనసాగించారు. తమ సమస్యలను పరిష్కరించేంతవరకూ తమ ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుజాత, రత్నం, రాజేశ్వరి, తదితరులు నాయకత్వం వహించారు. **కాజులూరు** స్థానికంగా జరుగుతున్న అంగన్‌వాడీల నిరసన శిబిరంలో రిలే నిరహారదీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలు రైతుల సంఘం కార్యదర్శి వల్లు రాజబాబు పాల్గొని మాట్లాడారు. చిన్న వయసులోనే పెళ్లి చేసుకున్నప్పటికీ సమాజం పట్ల అవగాహన కలిగి ఉండటం ఒకటైతే భర్త జ్యోతిరావు పూలే ద్వారా చదువు నేర్చుకుని అనేక గ్రామాల్లో పిల్లలకు చదువు నేర్పించిన ఘనత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. స్త్రీకి ఏ హక్కులు లేని రోజుల్లో స్త్రీల హక్కుల కోసం పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ లీడర్లు అనుమావతి, అన్నవరం, సుజాత, సీత, భవాని, తులసి, పుష్ప, వాణి, గంగాభవాని, సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.**పిఠాపురం** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల రిలే నిరహారదీక్షలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.పద్మావతి, సిఐటియు నాయకులు కె.చిన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్లను నిర్బంధించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జి.వీరబాబు యూనియన్ నాయకులు విజయశాంతి, ప్రజావాణి, నళిని, సత్యవతి, భవాని, అమల, బేబీ రాణి, రామలక్ష్మి, సత్యవతి, నాగ పద్మ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పిఠాపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

పెద్దాపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

జగ్గంపేటలో నిరసన శిబిరంలో అంగన్‌వాడీలు

తాళ్లరేవులో మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు కెఎస్ శ్రీనివాస్

కార్టూ'నిజం'



బకాయిల కోసం యుటిఎఫ్ 12 గంటల ధర్నా

ఉపాధ్యాయుల ధర్నా వద్ద మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి - కాకినాడ

ఆర్థిక బకా యిలు చెల్లించాలంటూ యు టిఎఫ్ ఆధ్వర్యంలో గురు వారం 12 గంటల ధర్నా చేపట్టారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ ధర్నా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరాన్ని పిడిఎఫ్ ఎం ఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వర రావు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యా యులకు రావాల్సిన పిఎఫ్, ఎపి జిఎల్‌ఐ రుణాలు, సరెండర్ లీవ్‌ల సొమ్ములు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాము దాచుకున్న డబ్బులు తమ అవసరాలకు ఇమ్మంటే ఏళ్లుగా ప్రభుత్వం ఉపాధ్యాయులను ఇబ్బంది పెడు తుందని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాం, ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి మాట్లాడుతూ కనీసం 1వ తేదీకి జీతాలు ఇవ్వాలనే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. మాట్లాడుతూ ఇకనైనా ప్రభుత్వం బకాయిలు చెల్లించడానికి ముందుకు రావాలన్నారు. లేకుంటే ఈనెల 9,10 తేదీల్లో విజయవాడలో 36 గంటల ధర్నాను నిర్వహించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సాయిరాం, జిల్లా కార్యదర్శులు పెద్దిరాజు, వివి.రమణ, సత్తిబాబు, బి.నాగమణి, పివి. సత్యనారాయణ, వీరబాబు, సూరిబాబు, గోవిందరాజు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో 'అరబిందో' రోడ్ల నిర్మాణం

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, తదితరులు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పాడ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ ఉమ్మిడి మేరీ జాన్ గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అరబిందో ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సరైన రోడ్లు, రవాణా సౌకర్యం లేక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతుండడంతో ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు ఫౌండేషన్ డైరెక్టర్ల దృష్టికి తీసుకెళ్లారని, వెంటనే స్పందించిన వారు నిధులను మంజూరు చేయడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

తుని నుంచే పోటీ చేస్తా

గడప గడపకు కార్యక్రమంలో చెక్కును అందిస్తున్న మంత్రి రాజా

ప్రజాశక్తి - కోటనందూరు

రాబోయే ఎన్నికల్లో తుని నియోజక వర్గం నుంచే తాను పోటీ చేస్తానని, 30 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తానని రోడ్డు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా జోస్యం చెప్పారు. మండలంలోని వెలమ కొత్తూరు గ్రామంలో గురువారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను కాకినాడ పార్లమెంటు నియోజకవర్గానికి పోటీ చేస్తాననే ప్రచారం మీడియలో వైరల్ అవుతుందని, అందులో వాస్తవం లేదన్నారు. మంచి చేసిన వారికే ఓటు వేయాలనేది తమ నాయకుడి పిలుపు అని, జగన్ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ప్రజలు తప్పక వైసిపిని మరోసారి గెలిపిస్తారనే ధీమాను వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విషప్రచారాన్ని సాగిస్తున్నాయని, కాని ప్రజలు చంద్రబాబు 14 ఏళ్ల పాలనను, జగన్మోహన్ రెడి ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని గమనిస్తు న్నారని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మాకినేడు బాబు, బొప్పన రాము, గొర్ల అచ్చినాయుడు, పోతల లక్ష్మణ్, పోతల సూర్యమణి, ఏలూరు బాలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురంలో గురువారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. గోపాలపురం మండలం దొండపూడికి చెందిన మురమళ్ల చిన బాబూరావు, కె.రామచంద్రరావులు గోపాలపురం ఎఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి బయలు దేరారు. వారు రోడ్డు దాటుతున్న సమయంలో దేవరపల్లి నుంచి కొవ్వూరుగూడెం వెళ్తున్న టాటాఏస్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇరువురూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని గోపాలపురం సిహెచ్‌సికి తరలించారు. క్షతగాత్రులను ఎంఎల్ఏ తలారి వెంకట్రావు పరామర్శించారు. మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించాలని వైద్యులకు సూచించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందించారు.

20 ఎకరాల చెరుకు తోట దగ్ధం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని తొక్కిరెడ్డిగూడెంలో సుమారు 20 ఎకరాలు చెరుకుతోట దగ్ధమైంది. జంగారెడ్డిగూడెం అగ్నిమాపక అధికారి బి.జహంగీర్ తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం గ్రామానికి చెందిన బొళ్ల భాస్కరరావుకు చెందిన 20 ఎకరాల చెరుకుతోటలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తెగి పడటంతో నిప్పులు చెలరేగి మంటలు వ్యాపించాయి. గాలులు కూడా తీవ్రంగా ఉండటంతో 20 ఎకరాల్లో తోట పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ.8 లక్షలు నష్టం వాటిల్లింది.

మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం రేవు సెంటర్లో ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం సీసాలు కలిగి ఉన్న వ్యక్తిని పోలీసులు గురువారం అదుపులోనికి తీసుకున్నారు. అతని వద్ద రూ.5,590 విలువ చేసే 39 మద్యం సీసాలు . స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపినారు

పొర్లుదండాలతో మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు మండలాలు, నగర పంచాయితీలు, మున్సిపాలిటీల్లో కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. **పెద్దాపురం** సమస్యలు పరిష్కారం కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 10వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ సెంటర్‌లో సమ్మె శిబిరం వద్ద మున్సిపల్ కార్మికులు పొర్లుదండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర చేస్తున్న నాయకులకు మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులు దళిత, బలహీన వర్గాల బిడ్డలని కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిరపరపు శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివకోటి అప్పారావు, సింగంపల్లి సింహాచలం, ద్రౌపతి శ్రీను, వేలాపు శివ, వద్రే భవాని, ముత్యాల సత్యనారాయణ, తదితరులు నాయకత్వం వహించారు. **సామర్లకోట రూరల్** స్థానిక మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెకు టిడిపి కౌన్సిలర్లు బలుసు వాసు, దేవల్ల విజయలక్ష్మి శివ మద్దతు ప్రకటించారు.

పిఠాపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

మున్సిపల్ కార్మికులకు మద్దతుగా దీక్షలో కూర్చుని మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకునైనా ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, పట్టణ కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎలిసెట్టి రామదాసు, యూనియన్ నాయకులు బొచ్చ శీను, కసింకోట ఆనందరావు, కసింకోట కిషోర్, కోలు వరమ్మ, సింగంపల్లి పద్మ, బంగారు కొండమ్మ, చెన్నా నాగ మణి, తదితరులు నాయకత్వం వహించారు. **గొల్లప్రోలు(పిఠాపురం):** నగర పంచాయతీ కార్మికుల 9వ రోజు సమ్మెలో భాగంగా అర్ధనగ్నంగా మోకాళ్లపై నుంచుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కె.చిన్నా వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.రమణ మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. ఎన్నికల ముందు జగన్ ఉద్యోగ భద్రత కల్పిస్తామని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, తక్షణం హామీని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నీలాపు యేసమ్మ, బి.సత్యవతి, సిహెచ్.రామారావు, రాజమోహన్, బి.కుమారి పాల్గొన్నారు.

పెద్దాపురంలో పొర్లు దండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

శాంతి రాజశ్రీకి డాక్టరేట్

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ పట్టణంలోని, పిఆర్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న సాధనాల శాంతి రాజశ్రీకి ఆంధ్ర యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ప్రొ బీయింగ్ దళిత్ ఇన్ బికమింగ్ డైనమిక్ సెలెక్టెడ్ వర్క్స్ ఆఫ్ దళిత్ విమెన్ రైటర్స్ - ఎ స్టడీ అనే అంశంపై ప్రొఫెసర్ వై. సోమలత సారథ్యంలో సాధనాల శాంతి రాజశ్రీ పరిశోధన చేశారు.

KANAKADURGA
FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బంగారు వేలం ప్రకటన
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 ft రోడ్, ఆటోనగర్, విజయవాడ-7.
AMALAPURAM AREA CELL NO-80088 12798

యనమదలకు మధునాపంతుల ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - కాకినాడ

ఆయుర్వేదాచార్య, భాషా ప్రవీణ మధునాపంతుల సూరయ్య శాస్త్రి శత జయంతి సందర్భంగా కాకినాడకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ యనమదల మురళీకృష్ణకు ప్రతిభా పురస్కారం ప్రదానం చేయనున్నట్లు వారి కుటుంబం గురువారం ప్రకటించింది. కాకినాడ జిల్లా కాజులూరు మండలంలోని పల్లిపాలెం గ్రామానికి చెందిన మధునాపంతుల సూరయ్య శాస్త్రి ఆయుర్వేద వైద్యునిగా, కవిగా, పండితునిగా ప్రఖ్యాతిగాంచారు. ఆయుర్వేద వైద్యునిగా, ప్రత్యేకించి దీర్ఘకాల క్లిష్టమైన రోగాలకు చికిత్స ఇచ్చి, ఎందరినో స్వస్థ పరిచారు. సూరయ్య శాస్త్రి శత జయంతి ఉత్సవ సందర్భంగా 14 జనవరి, 2024 ఆదివారం పల్లిపాలెంలోని మధునాపంతుల కామరాజు సాంస్కృతిక ప్రాంగణంలో నిర్వహించే కార్యక్రమంలో డాక్టర్ యనమదల మురళీకృష్ణను ప్రతిభా పురస్కారంతో సత్కరించనున్నట్టు మధునాపంతుల సత్యనారాయణమూర్తి తెలిపారు. ఇటీవల కోవిడ్ సందర్భంగా, గతంలో ఎయిడ్స్ గురించి సాధికారమైన వైద్య విజ్ఞానాన్ని విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చి, ప్రజల్లో భరోసా నింపిన డాక్టర్ యనమదల మురళీకృష్ణను ప్రతిభా పురస్కారంతో గౌరవిస్తున్నట్టుగా నిర్వాహకులు తెలిపారు. 2000 సంవత్సరంలో డాక్టర్ మురళీకృష్ణ ప్రచురించిన ఎయిడ్స్ పుస్తకం 10 సంవత్సరాల కాలంలో 8000 ప్రతులు ప్రజలకు చేరాయన్నారు. 1998 - 2000 సంవత్సరాల మధ్యకాలంలో ప్రముఖ దినపత్రికలలో వ్యాసాల ద్వారా లక్షలాది మందికి ఎయిడ్స్‌పై అవగాహన కలిగించారన్నారు. ఇటీవల ప్రపంచాన్ని కుదిపేసిన కోవిడ్ వ్యాధిపై ఆధునిక వైద్య విజ్ఞానాన్ని సామాజిక మాధ్యమాలలో ఎప్పటికప్పుడు ప్రజలకు అందించి జాగృత పరిచారని తెలిపారు. డాక్టర్ మురళీ కృష్ణ సూచనలు, వైద్య సలహాలు రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజలు విపత్కర సమయాలను ఎదుర్కొనడానికి గొప్పగా ఉపకరించాయన్నారు. 2022 జనవరిలో ప్రచురించిన 'కోవిడ్ ఎయిడ్స్ నేను' ఆత్మకథాత్మక వైద్య విజ్ఞాన గ్రంథం తెలుగు నాట అత్యంత ప్రజాదరణ పొందిందన్నారు.

ఉపాధిలో ఆధార్ అనుసంధానం తగదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎపిఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఆధార్ అనుసంధానం చెల్లింపు వ్యవస్థను ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరారు. మండల ఎపిఒ అన్నపూర్ణ, మండల పరిషత్ సూపరింటెండెంట్ మోహన్ కృష్ణలను గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, జిల్లా నాయకులు కెఎస్.శ్రీనివాస్ కలిసి వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ప్రజా సంఘాల పోరాట ఫలితంగా సాధించుకున్నదని అన్నారు. గ్రామీణ కూలీలకు మేలు చేసే ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఆధార్ అనుసంధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అదృష్టదీపుడు, తనుకు రాజు, త్రిమూర్తులు పాల్గొన్నారు.

5TH ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT, RAJAMAHENDRAVARARM

O.S.No.828/2021

Between :
Bank of Broda, kothapalli
Rep by Branch Manager,
(Previously Vijaya Bank)
... **Plaintiff**

And

Dasari Sathibabu
S/o.Subbarao, Gokavaram,
E.G.Dist. ...**Defendant**

NOTICE

The above Suit filed by the plaintiff Bank stands posted to dt.**11-01-2024** for appearance defendant. The above defendant have to appear before the above Court on dt.**11-01-2024 at 10-30 A.M.** and state his objections. Else the matter will be decided in his absence.

Mylavarapu Srimannarayna Murty
Advocate for Plaintiff
Kambalacheruvu,
Rajahmundry. Rajahmundry.
4-01-2024 Cell:9866279439

పలు కుటుంబాలకు ఎంఎల్ఎ పర్వత పరామర్శ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ప్రయివేటు సర్వేయర్ ఎనుముల ఆచ్చిదొర తండ్రి ఇటీవల మృతి చెందారు. ఆ సమాచారాన్ని అందుకున్న ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ గురువారం పరామర్శించార. అలాగే పూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు రుత్తల సత్యనారాయణ తల్లి ఇటీవల మతి చెందిన సమాచారంతో ఎంఎల్ఎ ఆయన ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ పర్యటనలో వైసిపి మండలాధ్యక్షుడు జిగిరెడ్డి శ్రీను, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, వాసిరెడ్డి భాస్కర్‌బాబు, పసాగడుగుల నానాజీ తదితరులు ఉన్నారు.

ఘనంగా న్యూటన్ జయంతి వేడుక

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో న్యూటన్ 381 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదిత్య గ్రంథాలయం మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూటన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లా డుతూ న్యూటన్ ఒక ఆంగ్ల, గణిత, భౌతిక శాస్త్రవేత్త, ఖగోళవేత్త, వేదాంతి, రచయితగా సహజ తత్వ వేత్తగా వర్ణించబడ్డారని తెలిపారు. అత్యంత ప్రభావవం తమైన శాస్త్రవేత్తలలో ఆయన ఒకరని, శాస్త్రీయ విప్లవంలో కీలకమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో డీన్స్ డాక్టర్ పి.రవి కుమార్, కె.మనోజ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ జి.రామకృష్ణ, డాక్టర్ ఎం.రవీంద్రరెడ్డి, గ్రంథాలయ అధికారి కెవి.రమణ, ప్రొఫెసర్ ఉమాఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కళాశాల ప్రిన్సిపల్, ఇతర సిబ్బంది

పెట్రోల్ బంక్‌లో డిఎస్ఓ తనిఖీలు

ప్రజాశక్తి - అన్నవరం

రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

అన్నవరంలోని సత్యదేవ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న ఒక పెట్రోల్ బంక్‌లో సివిల్ సప్లై అధికారులు గురు వారం తనిఖీ చేశారు. వినియోగదారుడు సిహెచ్. ప్రసాద్ ఇచ్చిన ఫిర్యా దు మేరకు గురువారం జిల్లా డిఎస్ఓ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సిబ్బంది బంకు నిర్వాహకులు వినియోగ దారులకు విక్రయించే పెట్రోల్‌ను నాణ్యత మరియు సాంద్రతను బంకులో ఉన్న స్టాకును క్షుణ్ణంగా పరిశీలించారు. సేఫ్టీ మెజర్మెంట్స్, టాయిలెట్లు, గాలి కొట్టే పంపింగ్ మిషన్లను పరిశీలించారు. ఈ సందర్భం గా వినియోగదారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాము సంబంధిత బంకులో చేపట్టిన తనిఖీల్లో పెట్రోల్‌లో నాణ్యత, సాంద్రతలో ఎటువంటి తేడాలు లేవన్నారు. గాలి కొట్టే యంత్రం పనిచేయడం లేదన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్ ఒ.ఇస్మాయిల్, ఎఎస్ఒ ప్రసన్న, కంపెనీ సేల్స్ ఆఫీసర్ ప్రకాష్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

సిబ్బందికి మద్దతిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు సత్తిబాబు

కొనసాగిన ఆసుపత్రి సిబ్బంది ఆందోళన

ప్రజాశక్తి - యానాం

జీతాల బకాయిలను చెల్లించాలని స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ కార్మికులు చేపట్టిన ఆందోళన గురువారానికి రెండో రోజుకు చేరింది. ఆసుపత్రి ఎదుట చేపట్టిన ఆందోళనలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లాడి సత్తిబాబు పాల్గొని సిబ్బందికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో గత 13 ఏళ్లుగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా 42 మంది పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి 46 నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకుండా ఇబ్బంది పెట్టడం దారుణమన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుక

ప్రజాశక్తి - యానాం

అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు గురువారం స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌ఛార్జ్ కె.శ్రీనివాస్, సిబ్బంది విద్యార్థులతో కలిసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నతనంలోనే లూయిస్ బ్రెయిలీ కంటి చూపును కోల్పోయిన అంధుల విద్యను నేర్చుకునేందుకు లిపిని సృష్టించారని తెలిపారు.

నవోదయ ఎంట్రన్స్‌కు స్టడీ మెటీరియల్ పంపిణీ

స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

ప్రజాశక్తి - యానాం

జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుకోవాలని ఎంట్రన్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ స్టడీ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేసినట్లు విద్యాలయ ప్రిన్సిపల్ టివిఎస్.ప్రకాశరావు తెలిపారు. ఈ మేరకు గురువారం వివిధ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు నవోదయ విద్యాలయ సిబ్బంది ఉచితంగా స్టడీ మెటీరియల్స్, మోడల్ పేపర్స్ అందజేశారు. ఈనెల 20వ తేదీన నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష, ఒఎంఆర్ సీట్ పూర్తి చేసే విధానంపై అవగాహన కల్పించారు. పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు.

రద్దు చేసే వరకు పోరాటం

దీక్ష చేస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి - పిఠాపురం

భూహక్కుల యాజమాన్య చట్టం 2022ను రద్దు చేసే వరకు న్యాయవాదుల పోరాటం ఆగదని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు తెలిపారు. గురువారం న్యాయవాదులు స్థానిక కోర్టు వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా భాస్కరాచార్యులు మాట్లాడుతూ నవంబర్ 28 నుంచి న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం దిగిరాకపోవడం ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనం అన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత లేని ఎపి భూహక్కుల యాజమాన్య చట్టంను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రాజారావు, కెఎస్ఆర్.భాస్కర్ మాట్లాడారు. ఈ దీక్షలో న్యాయవాదులు ఉప్పు అప్పారావు, ఎం సత్యవతి, వాణిశ్రీ కూర్చున్నారు.

పీడీపై చర్యలు తీసుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి - కాకినాడ

సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రాజెక్ట్ డైరెక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం కాకినాడ జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ డిమాండ్ చేశారు. వారు చేస్తున్న ఆందోళనకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 16 రోజులుగా సమ్మె చేస్తుంటే, సమస్యల పరిష్కారం మీద దృష్టి పెట్టకుండా వారిని నిందించే విధంగా మాట్లాడడం గర్హనీయమని అన్నారు. మహిళా ఉద్యోగులను అవమానిస్తూ వ్యాఖ్యానించిన వ్యక్తి ఆ పదవికి అనర్హుడని, అతనిపై తక్షణం చట్టపరమైన, శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు.

పాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెనుగుదురు గ్రామంలో రూ.35 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన పాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం జరిగింది. సర్పంచ్ రెడ్డిపల్లి వెంకట మాధవి ఆధ్వర్యంలో జరిగిన ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెంకె శ్రీ లక్ష్మీ, జడ్‌పిటిసి వై.సుబ్బారావు, చింతా ఈశ్వరరావు, ఆర్.గనిరాజు, పాల్గొన్నారు.

సాధికార యాత్రను విజయవంతం చేయండి

మీడియాతో మాట్లాడుతున్న దవులూరి దొరబాబు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఈ నెల 6న పెద్దాపురం నియోజకవర్గానికి చేరుకుంటున్న వైసిపి సామా జిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు పిలుపునిచ్చారు. స్థానిక క్యాం పు కార్యాలయంలో గురువారం మండలానికి చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన సాధికారయాంత్ర 6న పెద్దాపురానికి రానుందని, మధ్యాహ్నం 2 గంటలకు పెద్దాపురం మున్సిపల్ సెంటర్లో బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఆ సభకు మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొంటున్నారని చెప్పారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ ఛైర్మన్ గంగిరెడ్డి కృష్ణమూర్తి, వైస్ ఛైర్మన్ ఊబా జాన్ మోసెస్, ఎంపిటిసి సభ్యులు మలకల సూర్యారావు, పలువురు కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P. No.172/2021

Between:
ఇళ్ళ విజయ కృష్ణంరాజు ...పిటీషనర్
మరియు
ఇళ్ళ సంధ్య, W/o. విజయ కృష్ణంరాజు D/o. పితాని వీర వెంకట సత్యనారాయణ, డోర్ నెం.6-58/1, గుబ్బల వారి పాలెం, అనాతవరం గ్రామం, ముమ్మిడివరం మండలం, డా॥బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ ....రెస్పాండెంట్

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ అయిన ఇళ్ళ సంధ్య గార్కి శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు ఇళ్ళ సంధ్య గార్కి ఈ పేపర్ నోటీసు ద్వారా వారి హాజరు నిమిత్తం ది.వి. **08-01-2024**న ఉదయం 10.30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియడల పై పిటీషన్‌నందు మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 08-01-2024
అమలాపురం **దాకారపు ఎరకయ్య,** అడ్వకేట్
తేది:3-1-2024 అమలాపురం

బిషప్ దొరబాబుకు సంతాపం

ప్రజాశక్తి - కరప

మండల పాస్టర్స్ యునైటెడ్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్, పెద్దాపురప్పాడు గ్రామానికి చెందిన బిషప్ టి.దొరబాబుకు ఎంఎల్ఎ కురసాల కన్నబాబు సంతాపం వ్యక్తం చేశారు. దొరబాబు సంతాప సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కన్నబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవ.రంజిబాబు, జిల్లా ఫెలోషిప్ అధ్య క్షులు రెవ. శామ్యూల్‌సాగర్, మండల ఫెలోషిప్ ప్రెసిడెంట్ ఫాదర్ రాజ్‌కుమార్, జడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మీ, మాజీ సర్పంచ్ గొల్లపల్లి ప్రసాద్, సర్పంచుల సమైఖ్య మండల అధ్యక్షులు రొక్కాల గన్నిరాజు, వైసిపి మండల అధ్యక్షులు చింత ఈశ్వరరావు, సర్పంచ్‌లు బిరుదా సరస్వతి, సవిలే నీలిమ, పాల్గొన్నారు.

క్రైస్తవుల హక్కుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

క్రైస్తవుల హక్కులను పరిరక్షించి వారికి రక్షణ కల్పించేందుకు ఆల్ ఇండియ క్రిస్టియన్ కౌన్సిల్ కృషి చేస్తుందని ఎఐసిసి జిల్లా అధ్యక్షులు రిక్కి గూటం అన్నారు. మండలంలోని బ్రహ్మానందపురం గ్రామంలోని కెటిపి పాఠశాలలో పెద్దాపురం రీజియన్ కార్యవర్గం పరిచయ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎఐసిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రెవ. డాక్టర్ రైమో జహుహలోనేన్, ఉపాధ్యక్షులు డాక్టర్ జోసఫ్ ఫెన్నిల సారథ్యంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా తనను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవుల హక్కుల పరిరక్షణకు ఎఐసిసి ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ సందర్భంగా రీజియన్ అధ్యక్షులుగా రెవ డాక్టర్ విజా, ఉపాధ్యక్షులుగా రెవ.ఆర్ .లాజరస్, కార్యదర్శిగా రెవ. స్టీపెన్ చందు, సహాయ కార్యదర్శిగా రెవ. ఎ.చంటి, కోశాధికారిగా ఎన్.సామ్యేల్ సుదీప్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా రెవ. వల్లూరి విజయ్‌కుమార్, రెవ. టి. మోజస్‌అభిషేక్, రెవ. గోల్డ్ స్టోన్, రెవ ఎమ్.రాజేష్‌కుమార్‌లను నియమిస్తూ నియామక పత్రాలను అందించారు. సంస్థను విస్తరించడంతోపాటు, క్రైస్తవహక్కుల రక్షణకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎఐసిసి సభ్యులు పాల్గొన్నారు.

తీరప్రాంత అభివృద్ధే లక్ష్యం

సభలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రూపాల

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

దేశంలో ఉన్న సాగర తీరప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్సత్తం రూపాల అన్నారు. గురువారం మండలంలోని అమీనాబాద్ సమీపంలోని రామన్నపాలెం వద్ద సాగర్ పరిక్రమ్‌లో భాగంగా నిర్మిస్తున్న హార్బర్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాగర్ పరిక్రమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం దేశంలోని సాగర తీర ప్రాంతాలను అభివృద్ధి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ఓడరేవుల నిర్మాణం, అభివృద్ధి, హార్బర్ల నిర్మాణాలను చేపట్టిందన్నారు. రెండు రోజులుగా కాకినాడ తీరంలో హార్బర్ పనులను పరిశీలించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్, రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పల రాజు, పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - పెద్దాపురం

సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పెద్దాపురం నియోజకవర్గ ఎన్నికల అధికారి జె. సీతారామారావు అన్నారు. గురువారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల సెక్టార్, జోనల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డిఎస్‌పి లతా కుమారి మాట్లాడుతూ సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాలు, పోలింగ్ స్టేషన్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జితేంద్ర,కమిషనర్ జె సురేంద్ర, సిఐ రవికుమార్, ఎస్ఐ వి.సురేష్, సిడిపిఒ జి.ఉష, పాల్గొన్నారు.

పుదుచ్చేరి ప్రభుత్వము

జిల్లా పరిశ్రమల కేంద్రం, ప్రాంతీయ విభాగము, యానాం

File No. 05/DIC-Y/Schemes/2023-24/445 **Date: 4 Jan, 2024**

జిల్లా పరిశ్రమ కేంద్రం, యానాం వారు ఇన్ ప్లాంట్ ట్రైనింగ్ ద్వారా నిరుద్యోగులైన యువతీ యువకులకు స్థానికముగా యున్న ప్రభుత్వ కార్యాలయములలో ప్రతి సంవత్సరము శిక్షణ ఇచ్చుచున్నారు. 2023-24 సంవత్సరమునకుగాను ఇన్ ప్లాంట్ ట్రైనింగ్ ద్వారా శిక్షణ పొందగోరు యువతి యువకుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ కాలము ఒక సంవత్సరము మరియు శిక్షణ ఇచ్చుటకు నిర్ణయించిన ట్రేడ్స్ వాటికి సంబంధించిన విద్యార్హతలు మరియు జీతముల వివరములు ఈక్రింద పట్టికలో చూపడమైనది.

Sl. No.	Trade	Minimum Qualification	Stipend (Rs. per Month)
1.	Computer Operation & Office Management	3 Years Diploma / Degree / PG with basic Computer knowledge	7500 / 9000
2.	Accounting Assistant (Govt. Dept. / Agencies	3 Years Diploma / Degree / PG in Commerce with basic Computer Knowledge	7500 / 9000
3.	Engineering Assistant (Govt. Dept. / Agencies / DIC / Industries Dept. / Govt. Press / TCP/ PPA/ Electricity Dept./ PWD / Agriculture Workshop / BSNL., ETC.,)	3 years Diploma / Degree / in Engineering	7500 / 9000
4.	Store Assistant (Govt. Dept. / Agencies)	UG/ PG in Arts/ Science / Commerce	7500 / 9000
5.	Chemical / Analytical Lab Analyst (Govt. Dept. / Agencies)	Degree / PG in Science with Chemistry as Subject	7500 / 9000
6.	Clinical Assistant (Govt. Hospitals)	+2 Pass with Science as a subject / SSLC with certificate in Paramedical	4500
7.	Data Entry Assistant (Govt. Dept. / Agencies)	+2 Pass / ITI with Computer Certificate	4500
8.	Front Office Assistant	SSLC / ITI	4500

అర్హత:

1. 25-01-2024 తేది నాటికి 18 సంవత్సరములు పూర్తయి 35 సంవత్సరముల లోపు వయస్సు కలిగి యుండవలెను.
2. కనీసం 3 సంవత్సరముల నుండి యానాం ప్రాంతంలో నివాసి అయి ఉండవలెను.
3. ఇంతకముందు ప్రభుత్వ పథకములు ద్వారా శిక్షణ పొందిన వారు అనర్హులు.
4. ఆదాయపు పరిమితి లేదు.

దరఖాస్తు ఫారములు మరియు ఇతర వివరముల కొరకు 05-01-2024 నుండి ఆఫీసు సమయములలో జిల్లా పరిశ్రమల కేంద్రం, యానాం వారిని సంప్రదించి ఉచితంగా పొందవచ్చును. అన్ని వివరములు పూర్తి చేసిన దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది. 25-01-2024.

సం/- **మునిసామి**
ప్రాంతీయ పరిపాలనాధికారి, యానాం